నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మహదేవపూర్(కాళేశ్వరం)జనవరి 27 : మహదేవపూర్, కాళేశ్వరం సబ్‌స్టేషన్ల పరిధి లోని 11కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారి శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహరించాలని కోరారు.

ములుగు జిల్లాలో..

ములుగురూరల్ : జిల్లా కేంద్రంలో విద్యుత్ మరమ్మతు నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పోలీస్ హెడ్‌క్వార్టర్స్, అరవింద్ పాఠశాల, డీఎంహెచ్‌వో, ఎస్పీ కార్యాలయం, గడిగడ్డ ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

29 నుంచి నీటి సరఫరా నిలిపివేత

వాజేడు, జనవరి 27 : మొరుమురు, ఏడ్జర్లపల్లి, పూసూరు పంచాయితీల్లోని గ్రామాలు మినహాయించి మండలంలోని అన్ని గ్రామాలకు ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 4 వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ సతీశ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పైపులైన్ల మరమ్మతు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

30న జాబ్ మేళా

కృష్ణ కాలనీ, జనవరి 27 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు ఈ నెల 30న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అరూరి శ్యామల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో భూపాలపల్లి, రేగొండ, గణపురం, కాటారం, చిట్యాల, మహాముత్తారం మండలాల్లో పనిచేయడానికి 35 లోపు వయస్సు గలవారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగలవారు హాజరుకావాలని కోరారు. వివరాలకు 97010 78288, 77024 57968, 95024 68800 నంబర్లలో సంప్రదించాలని సూచించారు

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

గణపురం, జనవరి 17 : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అనుముల పెద్ద సంగయ్య కుమారుడు మల్లయ్య స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకొని ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగం పొందాడు. ఈ మేరకు తాను చదువుకున్న పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్, మెటీరియల్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులుగా మంచి పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎండీ అఫ్రోజ్ హమ్మద్, జీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

బొమ్మాపూర్‌లో..

మహదేవపూర్ : మండల పరిధిలోని బొమ్మాపూర్ గ్రామంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుపేద యువకులకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ స్టడీ మెరిటీయల్‌ను ఉచితంగా అందజేశారు. మాదరి రాజు, దేవేందర్, శ్రీకాంత్, శేఖర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- మున్సిపాలిటీలో 25 సీట్లు గెలవడం ఖాయం
- ఎమ్మెల్యే అహంకారంతో కాంగ్రెస్‌లో ముసలం ప్రారంభం
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- విరమణ పొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లకు సన్మానం



మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, బీఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి, మేకల సంపత్ కుమార్ యాదవ్

కృష్ణ కాలనీ, జనవరి 27 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటి, జడ్పీ, మున్సిపల్ చైర్మన్లను కైవసం చేసుకుంటుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్‌తో పాటు బీఆర్ఎస్ కౌన్సిలర్లకు పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పదవులు రావడం, పోవడం సహజమన్నారు. తాను ఎమ్మెల్యేగా చేసిన పదేళ్లలో కుగ్రామంగా ఉన్న భూపాలపల్లిని కార్పొరేట్ పట్టణంగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాసింపల్లి, జంగేడు, వేశాలపల్లి, పుల్లూరు రామయ్య పల్లి, మైపల్లి గ్రామాలకు రోడ్లు వేసి, డ్రైనేజీలు నిర్మించి, గురుకుల పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ, మెడికల్ ప్రభుత్వ కాలేజీలు, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలకు ప్రత్యేక భవనాలు, వెయ్యి డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించి పట్టణ అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గెలిచి 14 నెలల అవుతున్నా పట్టణాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. పైగా బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తూ అల్ప సంతోషం పడుతున్నాడన్నారు. కేసీఆర్, కేటీఆర్‌తో కొట్లాడి బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.130 కోట్లు తీసుకువస్తే, ఇప్పుడున్న ఎమ్మెల్యే వాటిని పక్కదోవ పట్టించి, రోడ్డు పనులను అడ్డుకుంటున్నాడన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటే ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు జంకుతున్నారన్నారు. దేవునితో రాజకీయం చేసిన వాళ్లు దేవుని శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు. రైతులకు పొలాల్లోకి పోవడానికి రోడ్డు వేస్తే మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబుపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలుకు పంపించారన్నారు. సోషల్ మీడియాలో నిజాలు పోస్టులు పెడితే యుగేంద్రాచారిని అరెస్టు చేశారన్నారు. తమ పార్టీ నాయకులు బుర్ర రమేశ్, నాగుల దేవేందర్‌రెడ్డి భవనాలను ఖాళీ చేయించి, ఎమ్మెల్యే వక్రబుద్ధి చాటుకున్నారన్నారు. అధికారులు కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారి రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో ఆరు నెలలకే కాంగ్రెస్ పార్టీ డకౌట్ అయిందని, ఎమ్మెల్యే అహంకార ధోరణితో కాంగ్రెస్ శ్రేణుల్లో ముసలం ప్రారంభమైందన్నారు. పార్టీ మారిన కౌన్సిలర్లు ప్రస్తుతం ఫోన్ చేసి తమ తప్పు తెలుసుకుని బాధపడుతున్నారన్నారు. తెలంగాణ తెచ్చిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వాదిస్తారని, భూపాలపల్లి మున్సిపాలిటీలో 25 మంది కౌన్సిలర్లను గెలుచుకోవడం ఖాయమన్నారు. గులాబీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బండారు రవి, గడ్డం కుమార్ రెడ్డి, బుర్ర రాజు, పోలుసాని లక్ష్మీ నరసింహారావు, చిరంజీవి, అశోక్, విద్యాసాగర్, నలిగేటి సతీశ్, అశోక్, శ్యాంప్రసాద్, యుగేంద్రాచారి, మహేందర్, రాజ్ కుమార్, పిల్లి వేణు, మోతే రాజు, దుండ్ర కుమార్, పోలవేణి ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు తిరుపతమ్మ, స్వప్న, భాగ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

రేగొండ/చిట్యాల : రేగొండ మండలం తిరుమలగిరికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కట్ల నితిన్‌రెడ్డి తల్లి ఉమాదేవి అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన గంగుల చంద్రారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఆయన వెంట నాయకులు అంకం రాజేందర్,గోపు రాంరెడ్డి, శ్రీనివాస్, బండి రమేశ్ ఉన్నారు. అలాగే, చిట్యాలకు చెందిన బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ కుమార్తె నవ్య, సీనియర్ పాత్రికేయులు సామల ధనంజయ తండ్రి జగన్నాథం, తిరుమలాపూర్‌కు చెందిన కట్టగోని గోపాల్, నీరటి రాధమ్మ, నాగిరెడ్డి కొమురయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, నాయకులు పిట్ట సురేశ్, ఎండీ శంషుద్దీన్, చీరాల సదానందం, కూస ప్రశాంత్‌రెడ్డి ఉన్నారు.

పార్టీ మారాలని ఇబ్బందులకు గురిచేశారు

వీడ్కోలు సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కృష్ణ కాలనీ, జనవరి 27 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గండ్ర హరీశ్‌రెడ్డి వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లోకి రావాలని మమ్మల్ని అనేక ఇబ్బందులకు గురి చేశారని, అయినా తాము ప్రలోభాలకు గురికాకుండా తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చూపించిన బాటలో నడిచామని బీఆర్ఎస్ కౌన్సిలర్లు మేకల రజిత, ఎడ్ల మౌనిక, బానోత్ రజిత, నాగుల శిరీష, జక్కం రవికుమార్, కొత్త హరిబాబు, ఆకుదారి మమత, మంగశపల్లి తిరుపతి, బద్ది సమ్మయ్య, ముంజం పల్లి మురళీధర్, మాడ కమల, దార పూలమ్మ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మున్సిపాలిటీలోని సుభాష్ కాలనీలో ఇండ్లు వేసుకొని జీవిస్తున్న ప్రజలకు ఇంటి పట్టాలెప్పించారన్నారు. మినీ స్టేడియం తీసుకువచ్చారని, రూ. 80 కోట్లతో మిషన్ భగీరథ నీళ్లు ఇంటింటికీ తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పట్టణాభివృద్ధిపై ఏమాత్రం పట్టింపు లేదని, కేవలం సొంత మండలం గణపురం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాడన్నారు. మాజీ ఎమ్మెల్యే తెచ్చిన నిధులకే రెండోసారి శిలాఫలకాలు వేస్తున్నాడన్నారు. తాము ఎల్లప్పుడూ గండ్ర వెంకటరమణారెడ్డితోనే ఉంటామన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి : ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జనవరి 27 : ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని వివిధ మండలాల నుంచి వచ్చిన 14 మంది బాధితులతో మాట్లాడారు. వారి నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితుల సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యూపీఎస్‌ను రద్దు చేయాలి

తహసీల్దార్లకు ఉపాధ్యాయ సంఘాల వినతి

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, జనవరి 27 : యూపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ ములుగు, భూపాలపల్లి జిల్లాల్లోని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశాయి. ములుగులో తహసీల్దార్ విజయ్‌భాస్కర్‌కు పీఆర్‌టీయూ టీఎస్, టీఆర్‌టీఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు వేం యాకూబ్‌రెడ్డి, టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మంగపేటలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చందా భద్రయ్య ఆధ్వర్యంలో వాజేడులో మండల అధ్యక్షుడు పోరిక స్వరూప్‌సింగ్, గోవిందరావుపేటలో నాగేశ్వర్‌రావు, తులసీరామ్, వెంకటాపూర్‌లో అడిచెర్ల రాజయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. అలాగే, భూపాలపల్లి జిల్లా గణపురంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు బిల్ల రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో, మొగుళ్లపల్లిలో పొలు నాగరాజు, టేకుమట్లలో ఎండీ హకీమ్, పప్పుల సునీల్, మహాముత్తారంలో భూక్యా రవి నాయక్ ఆధ్వర్యంలో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 27 : చిట్యాల మండలం కైలాపూర్ శివారు సర్వే నంబర్ 290లో 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా గుడిసెలు వేసుకుని ఉంటున్నా అధికారులు పట్టాలు ఇవ్వకపోవడంతో కొంతమంది అక్రమార్కులు వాటిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్నారు. కలెక్టర్ స్పందించి మోకా సర్వే చేయించి, పట్టాలు అందించాలని కోరారు. నాయకులు చంద్రగిరి శంకర్, కన్నూరి డానియేలు, తాత సమ్మక్క, పర్లపల్లి కోమల, సారమ్మ, బొల్లి పోచమ్మ, రమ్య, దొడ్డే శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ములుగురూరల్, జనవరి 27 : ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ మార్కెట్‌లో రూ.7 నుంచి రూ.8కి కోడిగుడ్లు అమ్ముతున్నారని, ప్రభుత్వం రూ.5 మాత్రమే చెల్లిస్తుందన్నారు. దీంతో కార్మికులపై అదనంగా భారం పడుతోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవోకు అందజేశారు. నాయకులు బండి నర్సయ్య, అమ్జద్‌పాష, ముత్యాల రాజు, బోడ రమేశ్, సామల రమ, గున్నాల రాజకుమారి, జనగాం శోభ, ప్రమీల, భారతి, భవాని, రాజేశ్వరీ, కుమారి, శారద, సరిత, వసంత, సమ్మక్క, మణెమ్మ, స్వరూప, వనజ, లక్ష్మి, మౌనిక, కొమురయ్య, శ్రీనివాస్, రాజకుమారి, పద్మ, జానకీ, శ్రీలత పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జనవరి 27 : అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్‌లో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో కృషిచేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. అనంతరం గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ డైరీ, జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే, ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారం చూపాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి 89 దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి పాల్గొన్నారు. కాగా, మహాముత్తారం మండలంలోని ప్రేమ్ నగర్ నుంచి పెగడపల్లి గ్రామపంచాయతీ లో అధికార పార్టీ అండతో అక్రమంగా చేర్చిన జాటోత్ వంశీరాజ్ ఓటును తొలగించాలని పెగడపల్లి బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

జిల్లా దవాఖానలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్/రేగొండ, జనవరి 27 : భూపాలపల్లి జిల్లా ప్రధాన దవాఖానలో వెంటిలేటర్ల ఏర్పాటుతో మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.జిల్లా దవాఖానలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్‌ఆర్) నిధులతో అందించిన కొత్త వెంటిలేటర్లను కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ద్వారా రూ.32 లక్షల వెంటిలేటర్లు అందించడం అభినందనీయమన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రెండు నెలల క్రితం వెంటిలేటర్లు ఇవ్వాలని ప్రతిపాదనలు ఇవ్వగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంఆర్ఐ పరికరం చాలా అవసరం ఉందని, దీని మంజూరుకు ప్రతిపాదనలు ఇస్తామని, బోర్డు నుంచి అనుమతి ఇవ్వాలని సూచించారు. అంతకు ముందు ఐసీయూ యూనిట్‌ను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ రీజినల్ హెడ్ వెంకటేశ్ చల్లవార్ మాట్లాడుతూ ఏడు గ్రామాల్లోని పాఠశాలలకు డిజిటల్ తరగతులకు పరికరాలు, 9 మరుగుదొడ్లు, మత్స్యకారులకు బోట్లు, లైఫ్ జాకెట్లు, నెట్లు, సోలార్ లైట్లు ఇచ్చామని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని పరికరాలు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దవాఖాన సూపరింటెండెంట్ నవీన్, బ్యాంకు అధికారులు ఎం కరుణాకర్ రెడ్డి, రాజేశ్, భూక్యా లక్ష్మణ్. పాల్గొన్నారు. అలాగే, గోరికొత్తపల్లి మండలం నిజాంపల్లె నుంచి గాంధీనగర్ వరకు రూ.2.20కోట్లతో, కొత్తపల్లి నుంచి గాంధీనగర్ వరకు రూ.1.80కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రవి, తహసీల్దార్ వీరభద్రం, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో నరేశ్

ఉపాధి కూలీలకు ఉన్నతి శిక్షణ

కాటారం, జనవరి 27 : పాడి పరిశ్రమ, సేంద్రియ వ్యవసాయం, చేపల పెంపకం, కంపోస్ట్ షెడ్ తదితర అంశాలపై సోమవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఉపాధి హామీ కూలీలకు ఉన్నతి కార్యక్రమం ద్వారా శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథులుగా డీఆర్‌డీవో నరేశ్, ఏపీడీ మంజులాదేవి, డీపీఎం వినేశ్ పాల్గొని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ద్వారా యువతకు ఎలక్ట్రీషన్, ప్లంబర్, టీవీ, సెల్ ఫోన్ మెకానిక్, డ్రైవింగ్, టైలరింగ్ తదితర శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవోలు, ఏపీఎంలు, టీఏలు, సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీవోఏలు పాల్గొన్నారు.

మొరం దందాను అరికట్టాలి

వాజేడు, జనవరి 27 : చింతూరు పంచాయతీ పరిధి భీమారం ఇసుక ర్యాంపు నిర్వహణ కోసం అంతర్గత రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్, మొరం తరలిస్తున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. నిబంధనలు ఉల్లఘించి గ్రావెల్ తరలిస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐటీడీఏ పీవోతో పాటు, కలెక్టర్, ఏడీ మైన్స్ అధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల సంబురాలు

గణపురం/కాటారం,జనవరి 27 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం ప్రకటించడంపై కేటీపీపీ ఉద్యోగులు సోమవారం సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసి, పటాకులు కాల్చారు. కార్యక్రమంలో ఈఈ అంజయ్య, డీఈ ఎన్ భాస్కర్, సీనియర్ కెమిస్ట్ ఎం తిరుపతి, కే నాగయ్య, కార్మికులు కోడెపాక రత్నాకర్, చిలువేరు మల్లయ్య, బొమ్మకంటి రాజేందర్, దామోదర్, కుమార్, నర్సయ్య పాల్గొన్నారు. అలాగే, గణపురంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు బొల్లి బాబు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, తిక్క సంపత్, సోన్నాయిల వెంకటేశ్, కుక్కముడి లింగయ్య, కొంపెల్లి సాంబయ్య,సామర్ల సంపత్, పెండ్యాల తిరుపతి పాల్గొన్నారు. అలాగే, కాటారం అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి ఆధ్వర్యంలో పటాకులు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల మహేశ్, ఉపాధ్యక్షుడు చీమెల్లి చిన్ని, కడారి విక్రం, రామిళ్ల కిరణ్, కోటపర్తి శ్రీనివాస్, కొండయ్య, రాజేంద్రప్రసాద్, రామిళ్ల రాజు, సునీల్, సమ్మయ్య, స్వామి, బొడ్డు పోశయ్య, పొట్ట రమేశ్, బాపు పాల్గొన్నారు.

మెడికల్ కార్డు కోసం నమోదు చేసుకోవాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 27 : సింగరేణి మాజీ ఉద్యోగులు మార్చి 31 వరకు మెడికల్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని భూపాలపల్లి సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.60వేలు చెల్లించి మెడికల్ కార్డు తీసుకోవాలని, ఇప్పటి వరకు మెడికల్ కార్డు తీసుకోని మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే చివరి అవకాశమని ఆయన పేర్కొన్నారు.

29 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, జనవరి 27 : భూపాలపల్లి జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఈ నెల 29న నైతిక విలువలు, మానవ విలువలు, 30న పర్యావరణ విద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, 31న ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 1న ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇంగ్లిష్ ప్రాక్టికల్ పరీక్షలు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ భగవద్గీత ఒక ప్రకటనలో తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన జంపన్న



కేటీఆర్‌కు బొకే ఇస్తున్న జంపన్న

ములుగురూరల్, జనవరి 27 : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ములుగు జిల్లా నాయకుడు భూక్యా జంపన్న తన రాజకీయ గురువు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు బాగున్నాయని కేటీఆర్ అభినందించినట్లు జంపన్న తెలిపారు. ఆయన వెంట నాయకులు గుండారపు రాజు, గంగపుత్ర, బాదవత్ రాజుకుమార్, విక్రయ్‌యాదవ్, అన్నారపు నాగార్జున, రాజన్న, వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సెగ్గం సిద్ధు

భూపాలపల్లి రూరల్/కృష్ణకాలనీ, జనవరి 27 : భూపాలపల్లి ది సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సెగ్గం సిద్ధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భూపాలపల్లి అధ్యక్షుడిగా సెగ్గం సిద్ధు, ఉపాధ్యక్షుడిగా కోల రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా కెక్కర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చాగర్ల రమేశ్, కోశాధికారిగా ఎల్ మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా సాంబ శివ రావు, పెరుమాండ్ల చంద్రమౌళి, గండి శ్రీనివాస్, మంగలపెల్లి తిరుపతి ఎన్నికయ్యారు. కాగా, బీఆర్ఎస్ ప్యానల్ బలపరిచిన అభ్యర్థి సెగ్గం సిద్ధు అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యాలయంలో సిద్ధును శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టర్లు, కౌన్సిలర్లు, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 38 దరఖాస్తుల స్వీకరణ

వృద్ధురాలి సమస్యను తెలుసుకుంటున్న కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, జనవరి 27 : ములుగు కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 38 దరఖాస్తులను స్వీకరించినట్లు కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. ఇందులో భూ సమస్యలు 8, గృహ నిర్మాణ శాఖకు 7, పింఛన్‌కు ఒకటి, ఉపాధి కల్పనకు 2, ఇతర శాఖలకు 20 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వినతుల స్వీకరణ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నూతన పథకాల జారీ ప్రక్రియను విజయవంతంగా అమలు చేయాలన్నారు. ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే సమ్మక్క-సారలమ్మ మినీ జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఆర్డీవో వెంకటేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవం

భూపాలపల్లి రూరల్, జనవరి 27 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో సంఘం 23వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి మనుగడ కోసం కారుణ్య నియామకాల ద్వారా కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపిన చరిత్ర టీబీజీకేఎస్, బీఆర్ఎస్‌కే ఉందన్నారు. అంతే కాకుండా తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, తెలంగాణ ఇంక్రిమెంట్, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్‌కు అదనపు పీహెచ్‌డీలు కూడా టీబీజీకేఎస్ సాధించిన ఘనతే అన్నారు. కార్యక్రమంలో కేంద్ర నాయకులు నల్లబెల్లి సదానందం, దేవరకొండ మధు, బ్రాంచ్ సెక్రటరీ బాసనపెల్లి కుమార్, జీ రాంచందర్, వెంకటరాజం, నరేందర్, ఆరేళ్లి బాపు, సీనియర్ నాయకుడు కొండపాక సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు.

గిరిజన దర్బార్‌లో వినతులు

వినతులు స్వీకరిస్తున్న పీవో చిత్రమిశ్రా

ఏటూరునాగారం, జనవరి 27: ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు తమ వినతులను పీవో చిత్రమిశ్రాకు అందజేశారు. కార్యక్రమంలో డీడీ పోచం, ఈఈ వీరభద్రం, అధికారులు జగన్‌మోహన్ రెడ్డి, శిరీష్‌కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 27 : కుష్టు వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. సోమవారం తన ఆఫీస్‌లో వైద్యాధికారులు, నోడల్ పర్సన్స్‌కు ప్రత్యేకంగా శిక్షణా శిబిరం, పీసీపీఎన్‌డీటీ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధిని తొలిదశలోనే గుర్తించి, వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. 30న నిర్వహించే గాంధీ వర్ధంతిని కుష్టువ్యాధి వ్యతిరేక దినంగా పాటించనున్నట్లు తెలిపారు. ఆ రోజు యువతకు అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించాలని వైద్యాధికారులను ఆదేశించారు. 2030 కల్లా భూపాలపల్లి జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా మార్చాలన్నారు. నిబంధనల ప్రకారం జిల్లాలో స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డెమో శ్రీదేవి, మల్లయ్య పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారి



విజయలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిషనర్, అధికారులు, సిబ్బంది

కృష్ణ కాలనీ, జనవరి 27: భూపాలపల్లి పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డీపీవో సునీల్ కుమార్, ఆర్ఐ భాస్కర్, ఏఈ మానస, కార్యాలయపు సిబ్బంది తదితరులు ఆమెకు స్వాగతం పలికి, బొకే అందజేశారు.